


# ఎయిర్ వేస్

## ఎ. ఎస్వీ. రమణారావు

చాలాకాలంగా తీరకుండా మిగిలిపోయిన కోరిక—

ఇలా, ఇంత దారుణంగా తీరుతుందనుకో లేదు— కలలో కూడా.

అధికారం, అహంకారం, ఖర్చుకాబడే ప్రతి నిమిషంలోంచి డబ్బు పిండాలనే తపన, దాని గురించి ఎదుటివాడిని ఏం చెయ్యడానికయినా వెనకాడని క్రూరత్వం, ప్రపంచాన్నంతటినీ కాళ్ల గొట్టేసి ఒడిలో పడేసుకోవాలని తాపత్రయం.

కార్లల్లో, రైళ్లల్లో, విమానాల్లో పరుగు— పక్కవాడిని మెట్టడానికి.

మట్టి, రాళ్ళు, ఇసుక, సిమెంటు—పునాదులు, గోడలు, మేడలు, బంగళాలు, రోడ్లు, ప్రాజెక్టులు.

కూలీలు, మేస్త్రీలు, టెండర్లు, గుమాస్తాలు, మేనేజర్లు, ఆఫీసర్లు, నాయకులు—లంచాలు, కమిషన్లు, పార్టీలు, డిన్నర్లు.

పదులు, వందలు, వేలు, లక్షలు—ప్రతి నిమిషం లోంచి పుట్టుకొచ్చే కరెన్సీ కరకరలు.

భూములు, తోటలు, ఇళ్ళు, కార్లు, బంగారం, వెండి, పెట్టుబడులు వాటాలు—వాళ్ళపేరా, వీళ్ళపేరా.

పన్నులు, పన్నుగడలు, ఎగ్గొట్టడానికి వేసే ఎత్తుగడలు.

నలుపు, తెలుపు—భయం, ఆందోళన.

విరామంలేకుండా, పాతికేళ్ళలోనూ ప్రతినిమిషం యాతన.

అలుపు, ఆయాసం, విసుగు.

దూరంగా, మరో ఆలోచన లేకుండా, విశ్రాంతిగా, కదలకుండా ఒక్క పదిరోజులు ప్రశాంతంగా నిశ్శబ్దంగా, నిర్వికారంగా.

ఆశ—విపరీతంగా.

ఎలా?

పది నిమిషాలు కళ్ళు మూసుకుంటే చాలు.

ఫోన్లు, వైర్లు—పరుగులు, ఉరకలు కొంపలు మునిగిపోతున్నట్లు.

పీకలదాకా పూబి. కదలకుండా కట్టి పడేసిన ఇనపతాళ్ళు.

బయటపడాలి, తెంపేసుకోవాలి. ఎలా?

సంవత్సరంనుంచి దాదాపు ఇదే ఆలోచన.

ఆర్నెల్ల క్రితం—

కోవలం బీచ్‌లో మొట్టమొదటిసారి ముకుంద న్నాయర్ పరిచయం చేసిన వైఢూర్యాన్ని—

కొబ్బరాకుల సందుల్లోంచి వెన్నెల దూరి సందడి చేసే వేళ చూసినప్పుడు ఆ ఆలోచన కొత్తవేషం వేసుకుని—బలంగా.

కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్‌లో కలిసి, బొంబాయిదాకా మేమిద్దరమే తప్ప మరో రెవరూ లేని కుపేలో ప్రయాణం చేసిన తరవాత—ఇంకా బలంగా.

"...ఈ తిరగడాలు మానేసి, ఎక్కడో దగ్గిర సెటిలయిపోదామనుంది''' — చూపుల కత్తులతో గుండెలు ముక్కలు చేస్తూ వైఢూర్యం అన్నాక— చాలా బలంగా.

ఈ యాతనంతా ఎవరికేనా దారాదత్తం చేసి, ఇనపతాళ్ళు తెంపేసుకుని, వైఢూర్యం చెయ్యి పుచ్చుకుని, వూబిలోంచి బయటపడి ఈ మనుషులనుంచి చాలా దూరంగా...

కోరిక బలపడుతున్నకొద్దీ, చేతికందకుండా పారిపోతున్న అవకాశం.

ఒంటిలో ఏ భాగంతోనయినా నవ్వి రెచ్చగొట్టే వైఢూర్యంని ఎవరో సెటిల్ చేసుకోకముందే, తరుముకొస్తున్న ముసలితనం చేతికి పూర్తిగా పట్టుబడకముందే, వయసు ఖాతాలో దాచుకున్న అయిదేళ్ళా కాలం మింగేకుండా — ఒక్కొక్క నిమిషం అతి జాగ్రత్తగా, ఏ నిమిషాన్నీ వైఢూర్యం తప్ప మరో ధ్యానతో వృధా చెయ్యకుండా.

రామచంద్రన్, గోవిందన్నాయర్, హొన్నూరప్ప అశ్వత్థపటేల్, గాడ్—ఇంకా, ఇంకా ఎందరిచేతుల్లోనో కొచ్చిన్, బొంబాయి, మద్రాసు, బెంగుళూరు, కలకత్తా—ఎక్కడనుంచి ఎక్కడకో, ఎక్కడెక్కడికో తిరుగుతూ, అరిగిపోతూ, తరిగిపోతున్న వైఢూర్యాన్ని ఈ వెధవ లెవరికంటా పడకుండా దాచేసుకోవాలని, ఒక్కణ్ణే దక్కించేసుకోవాలని.

డబ్బు నీరు పోసుకుంటూ, ఇరవయిదేళ్ళుగా ఒళ్ళు పెరిగి, చేవబలిసి, వూడలు వాస్తూ



హంస వెళ్ళి పోతున్నదీ

— వానిబాబు

ఆకాశం చించుకుంటూ, నిటారుగా పెరిగిపోతోన్న వృత్తి వృక్షాన్ని—

వైడూర్యం చూపుల కత్తులతో, రక్తరకాల ఆలోచన — ఆర్నెల్ల క్రితం విత్తులు, ఈ ఆర్నెల్లలోనూ—

కోరిక నీరుపోసుకుని, మొక్కలు, చెట్లు వేళ్ళు పాతుకుంటూ.

"...ఒచ్చెస్తుంది, తీసుకుపో...." ముకుందం వలపో.

"ఈ నిగిలి, నా అందుదేళ్ళవయుమూ, కాలిసి ఉందుపోకు దా, నువ్వొచ్చేసి, రక్షించకూడదూ?"

ఒబెరాయ్ టవర్‌లో ఒంటరిగా చిక్కినప్పుడు పట్టుకుని అడిగినదానికి— "ఈ చీటి మూట, పట్టుకునా?" శీతాకాలపు సాయంకాలపు ఎండ ఆమె చెంపలమీద బంగారు పూత పూస్తుండగా, నవ్వుతూ.

అప్పట్నుంచీ పట్టుదల, నిద్రపోకుండా.

కారు తవగ్గా ఇచ్చేస్తానన్నా తీసుకోవడానికి ప్రతి వెధవకీ జంకు, భయం.

శాన్‌ఫ్రాన్సిస్కోలో ఏ ఆకర్షణ కట్టిపడేసిందో ఒదిలిరానని పెద్ద కొడుకు.

ఈ రొంపిలోకి నన్ను ఈడ్చొద్దని చిన్న కొడుకు;

దిక్కుమాలిన కలెక్టరు గిరీ—ఒదిలిరావయ్యా అంటే వినని అల్లుడు...

ఎవళ్ళనుట్టుకు వాళ్ళు నిక్షేపంగా.

ఎవరి నెత్తిన పెట్టనిదంతా?

గుండెల్ని పట్టుకు పూసేస్తూ, ఏ పనిచేస్తున్నా వైడూర్యం గురించే ఆలోచనే!

వీరాల్ని కాలుస కోరికే.

పెళ్ళాంగా ప హ ు, మనిషిగా అంట

జేస్తాం — కాం చనిపో ఆ తరువాత

జన్మాళ్ళు, మళ్ళీ ఆడవానిసి—బలంగా, లోతుగా.

మనిషి నుంచి మృగానికి, మృగాన్నుంచి మనిషి లోకి.

అనుకున్నదే తడవు మొదటి దశకి. రెండో దశకే ఈ పేకులాట.

"...అమధ్య నేదో అన్నట్టుంది..."

హిల్టన్‌లో, గాడ్ వెనకనుంచి, నా జబ్బ పట్టుకులాగి, గాడ్‌కి వినబడకుండా, కళ్ళతో కవ్విస్తూ నా చెవిలో వైడూర్యం గుసగుసగా.

పందిలాంటి ఆ వెధవ ఒళ్ళో — తోడేలుకి చిక్కిన మేకంలా.

మెరిసే ప్రతి మెరుపునీ ఆకలితో నాకుతూ ఆబగా నావంక గొప్పగా చూస్తూ —తోడేలు.

పీక పిసికి, పూడబెరుక్కు పారిపోవాలని.

కాని—

మూడో గంటలో మార్నిగోవానుంచి కన్‌స్ట్రక్షన్ టెర్మ్స్ ఫిక్స్ చేసుకోవడానికి డబ్బు నాలికలు

చాపుకుంటూ ఒచ్చే పిశాచాలు —యావ.

ఈ జీవితానికి పట్టుకున్న ఈ కుష్ఠు జబ్బు— ధగధగ మెరిసే వైడూర్యం కాంతి సోకితే గాని ఒదలదు.

అదొక్కటే మందు—అద్భుతంగా నిర్ణయమూ, నిశ్చయమూ.

"వెలంగోజాలకల్లా మొత్తం సెటిలయిపోవాలి. డిసైడ్ ఎండ్ ఫిక్సప్ ది డేట్" కాంట్రాక్టుల కొండాలో వెంటవచ్చిన పరమ శివంతో—మద్రాసు బయలుదేరేముందు.

ఫ్లయిట్ చేరీ చేరగానే ఇంటికి వెళ్ళీ వెళ్ళ గానే చెయ్యాల్సిన మొదటి పని — ఫోన్. వైడూర్యంతో—

"సరిగ్గా వెలంగోజాలకి మధురాంగా, కాశ్మీర్ సుందర లోయల్లోకి నువ్వూ, నేనూ—మరి తిరిగి రాకుండా— బీ రెడీ!" చెప్పేయాలి.

మనసుకన్నా వేగంగా ఎగురుతోన్న విమానంలో—కూర్చోడానికి చికాగ్గా.

ఆకాశపు దారుల్లోంచి నేలమీదకి బురద లోంచి పన్నీటికి చావులోంచి బ్రతుక్కి! మృగాన్నుంచి మనిషిలోకి.

పరిణామ దశకి చేతులుచాస్తూ—కలలు, కళ్ళ నిండా కోర్కెలు, గుండెనిండా—బరువుగా!

విమానంబాకంలో లాండింగ్‌కి వాలినప్పుడు చిన్న కుదుపు.

తెలివొచ్చి వర్కుకునే లోపల జస్ట్ ఎ స్లిప్. కళ్ళు తెరిచేసరికి జనరల్ హాస్పిటల్ ఎ. సి. స్పెషల్లో బెడ్ మీద—చావుతప్పి వైడూర్యం కోసం.

లొక్కుందామంటే రాని కాలు.


ఆ ప్రయత్నానికే మోకాలు దగ్గిర ప్రాణం తోడేస్తూ కరకర.

"డోంట్ ట్రై టు మూవ్. యు ఆర్ ఆల్‌రైట్." పరిచయమయిన గొంతులోంచి ఉత్సాహంగా.

రెండో రోజుల క్కాని—

కాళ్ళు రెండూ తీసేయాల్సొస్తుందేమోనని అనుకోవడం తెలియలేదు.

మైగాడ్!



కాళ్ళు దక్కనందుకు కాదు—వైడూర్యం తెయ్యి జారిపోతుందేమోని.

"నథింగ్ టు వర్రీ. స్లయిట్ ఆపరేషన్ విల్ కీప్ బోత్ లెగ్స్ ఆల్‌రైట్. బట్..."

చిన్న ఆపుకు. బ్రతికాను.

"యు మస్ట్ బి ఆన్ బెడ్ ఎట్లీస్ట్ ఫర్ ఫిఫ్టీన్ డేస్!"

కళ్ళు మూసుకుని వైడూర్యంతో గడిపే జీవితం గురించి ఆలోచిస్తూ పదిహేను క్షణాల్లా.

చప్పుడు చేస్తూ ఫోన్.

"ట్రంక్ ఫ్రమ్ బాంబే!"

"ఎస్."

"పార్టీ ఎగ్రీడ్. నో పెర్క్స్. రెడీ కాష్. పదిరోజుల్లో బయలుదేరుతున్నాం. సారీ ఫర్ ది హాపెనింగ్, హౌ ఆర్ యు?"

దగ్గిరుంటే — పరమశివాన్ని కావిలించుకునే వాడిని.

ఆపరేషన్ బల్లమీద అనవసరంగా ఎనెస్తీషియా.

ఒంటి వావరించుకున్న వైడూర్యం మత్తు చాలు, వంట్లో ఏ భాగం కోసుకోడానికయినా.

ఒంట్లోకి కొత్తరకం, కొత్త ఉత్సాహం ప్రవహిస్తూ!


కొత్త ఆశలు, వూహలు, లోకాలు—కొత్త జీవితం గురించి కలలు కళ్ళనిండా!

మంచు శిఖరాలమీద తడికి, ఒత్తయిన ఆమె జుట్టులో చిక్కుకుపోయే లేత కిరణాల్ని ఏరి వెలుగుల దండ కూర్చి, కారుమబ్బులా చుట్టుకున్న అందమైన ఆ ముడిలో సింగారిస్తూ—

పచ్చటి ఆ బుగ్గల్లో నవ్వినప్పుడల్లా పడే అందమైన ఆ లొత్త చూడ్డంకోసం అనుక్షణమూ నవ్విస్తూ!

ఎత్తులమీదనుంచి లోతుల్లోకి, నునుపుల మీంచి మెరుపుల్లోకి ఒక్క క్షణం వదలకుండా— ఆ నవ్వుల వెన్నెట్లో, తళతళలాడే కళ్ళరెప్పల కింద అలిసిపోతూ, ఆయాసపడుతూ.

మూడు రోజులే ఉంది, పరమశివం పది రోజుల గడువుకి.



మనలో మనం

— రాయసత్యం

వారం రోజులే ఉంది ఈ కట్లు విప్పుకుని, వైడూర్యం ఒళ్ళో చేరడానికి.

ఈ కబురు చెప్పాలని ఎన్నిసార్లు ప్రయత్నించినా దొరకడం లేదు ఫోన్లో.

ఇలాకాదు—చెప్పా పెట్టకుండా ఎదటవాలి 'వద' మన్నప్పుడు చూడాలి— అంతంత కళ్ళల్లోనూ మెరుపల్లే మెరిసే ఆశ్చర్యం.

కాళ్ళకి డాక్టరు చేసిన ఆపరేషన్ గాయం మానుముఖం పడుతూంది.

గుండెలో వైడూర్యం మొలిపించిన కోర్కె కురుపు పెరిగి, మొనదేలి సలిపేస్తూంది.

'వస్తున్నాం!' పరమశివంనుంచి వైర్.

నిమిషాలు యుగాలుగా, కోర్కెలు కెరటాలుగా, ఒంటో . ఏ వరం । మీటినా వైడూర్యపు పలవరింతే వెచ్చగా!

మరో గంటలో పరమశివం.

ఇంక నాలుగు రోజుల్లో వైడూర్యం సాన్నిధ్యం.

కావిలించుకున్నట్టు పట్టుకుని నడుస్తూ, నా వెంట చుక్కల ఆకాశంలోకి ఎగిరిపోవడానికి.

ఒచ్చే ఏడువుకి నప్పురంగు పులుముతూ తోడేళ్ళు.

విశాలమైన పచ్చిక బయళ్ళు, తియ్యగా పలకరించే తోటలు, వెన్నెట్లో విశ్శబ్దంగా నవ్వే నదులు, గాలి తాకిడికి పాటపాడే కొబ్బరాకులు... ఆహ్వానించే అందమైన ప్రపంచంలోకి!

చీకటి జలపాతంలా చెంపలమీంచి, విశాలమైన భుజాలమీద ఒంపులు తిరిగి, గుండె శిఖరాలమీద నుంచి దూకే ఒత్తయిన ఆ జుట్టులో దాగిన జూకా మెరుపులతో గుసగుసలు—ఈ ప్రపంచానికి వినపడకుండా.

"సార్! మీ కోసం..." వూహాల్ని తెంపేస్తూ నర్స్.

"సెండ్ దెమ్."

తలుపు తెరుచుకుని పరమశివం!

జీవితాన్ని కట్టిపడేసిన ఖయదాళ్ళని తెంపడానికి, ఈ పిశాచాలనుంచి తప్పించడానికి.

పాతికేళ్ళుగా కూడపెట్టిన డబ్బుని, పాతిక లక్షలకి సర్వ హక్కులతోనూ స్వంతం చేసుకో డానికి సిద్ధపడ్డ మృగాన్ని వెంట పెట్టుకుని దున్నపోతు లాంటి శరీరంతో, దగ్గర కొస్తూ పరమశివం.

"ఇదుగో, సార్, వీరే!" పరమశివం నొక్కుకు తప్పుకుంటూ.

పొలిలోంచి బయటపడే ఉత్సాహంతో ఒళ్ళంతా కళ్ళు చేసుకుని చూస్తే కంటపడ్డ ఆ మృగం వైడూర్యం! *

